# కల నిజమవుతుందా?

కీ॥ శే॥ పూడిపెద్ది వెంకటరమణయ్య

•

'బుస్సు బుస్సు' మన్న ఊర్పుల రాకపోకల రాపిడి వినబడుతూనే ఉంది. నొసట కూడుకొని చెంపలకు జారే చెమటప్రవాహం, చీమ నడచినట్లు తెలుస్తూనే ఉంది. ఆ, వచ్చే నీటిమీది గాలి చల్లదనం- పాదాలలోనూ చెక్కిలలోనూ తెలుస్తూనే ఉంది. కొండమీద జటాఝూ చక్రంలో తొంగుపడే కొరడాకర్ర చప్పుడు దడదడదడ దడ ప్రవహిస్తూంది. ఎక్కడో-ఆ యెత్తు కొండ సానువులమీదినుండి ప్రక్కలకు ప్రవహిస్తూంది. నది పుట్టిన చోటది. ఎలాగో ఎక్కాను మోకాళ్ల మీద చేతులానుకొని. గాలికెగసిపడే ఉత్తరీయాంచలం అరకడ నిరకబట్టి గట్టిగా ఊపిరి బిగియబట్టి విడుస్తూ సర్వమంతా ఉపయోగించి ఒక్కడనే. ఆ గిరి హృదయం కఠినంగా తోస్తూంది- నాకాక తన కిష్టంలేదన్నట్టు ఆ వాలుడు ప్రక్కనుండి నను క్రిందికి తోసివేస్తూంది- వెంపలి కుదుళ్లు పిడికిటితో గట్టిగా పట్టుకొని రమారమి వ్రేలాడుతున్నాను- ఎగప్రాకటానికి ముంగాలి వ్రేలిపట్టు సడలించగానే ఒళ్లు జల్లుమంటూంది- కొండ కానుకున్న వక్షోభాగాన నా సన్నని లాల్చిలోనుండి గుచ్చుకుంటున్నాయి ఏవో ఎడివ మొక్క మొటిములు- మూడటానికి నాని- చేయి చాచిపి- తడవికొండకిగాని తలపోయలేకపో- తకేకధ్యానంతో పైకెగబ్రాకుతున్నాను- తలయెత్తే మీదికి చూస్తున్నా నీలాకాశం ఎంతమేరో ప్రాకేను- ఆకాశం అలాగే అట్టేఉంది- ఆ మబ్బులలో ఇప్పుడు- నదిలో రాళ్లలాగు చుక్కలుంటాయేమో- నేను పెద్ద తట్టలోకి- కాదు- పూరెమ్మలతో కట్టిన సజ్జలో ఆ చుక్కలొకటొకటే ఏరుకొని ఏంచేస్తాను? దగ్గరావెళితే కనబడతాయి- నీలికాగితంమీద బంగరు సిరా గీతల్లాగు మెరపులు- ఏవో పటాలు వ్రాయడానికి చూస్తారు దేవతలో ఎవరో! వచ్చిగాని కళాజ్ఞానంతో- వాళ్ళు వచ్చేళ్ళగాపిడికా పటాలు చెరిగిపోతాయి- అప్సరసలు చేయెత్తు పొడవున సొగశరీరాలతో ఒయ్యారంగా నడుస్తూఉంటారా మబ్బుముక్కలు మట్టేసుకొని- ఎంచేతోగాని వాళ్ళను చూస్తే నాకు హృదయం గాయపడ్డట్టుంటుంది.

గిరి శిఖరంమీద నిలబడ్డాను- నిటారుగా- నా చెవిప్రక్కన దడదడదడదడ ప్రాకుతూంది- నది- ఆ సానువులోకి తలక్రిందుగా ప్రాకిపోతూంది- చిరురాళ్ళను పొదు కదిపి దొగలించుకుంటూ చిడిముడిపాటుతో కసపడ పల్లాలల్లా నింపేస్తూ ఎవరి వాకిట్లో ఆశాహతుడనై నిలబడ్డట్టు చిన్నబోయాను- యజమానితో కాస్త సంప్రతించి కొన్ని దినాలకూ ఒక్కడే ఉండాలనిపించింది.

నేను నిలబడ్డ నేల కాస్త నడుసు చేసేను- పట్టేసిని రాళ్ళతో గానికి ప్రాకారం కట్టేను- వాసయోగ్యంగా తృణకాష్ఠ జలసమృద్ధమై కనబడుతూంది ప్రదేశం- పెద్దసజ్జ చేత్తో పట్టుకున్నాను- ఆ పరిసరాలనూ నదీతీరానా ఏరేను. అవి రాళ్ళలాగే ఉన్నాయిగాని కావు- ఏవో కాయలు- ఏవో పళ్లు- ఏవో ధాన్యాలు- అవి తింటా నక్కడివాళ్లు- (ఎవళ్లు?) సజ్జ నింపకా జరువుగాతో- లేదు- నా, రాప్రాకారంలో ప్రవేశించేసు- వింతగా ఉంది ఆ ప్రాకారం- నగురంగుల పూల మొక్కల ప్రాంగణంతో రంగులేని తెల్లని సౌధం ఉండా నడుమ- నాకది క్రొత్తగా తోచలేదు. అందలి క్రోవలన్నీ నాకు పూర్వం తెలిసినట్టే గుర్తుపట్టుకొని లోపలకు వెళిపోతున్నాను.

---

ఊగుతూన్న కూసుటుయ్యాలా ఒక్కన పట్టిల ముంగాలి ఊతతో ఆగినట్టయింది. రెప్ప పాటుకాలం నా గుండె ఆగినట్టయింది. కిన్నెర మీటినట్టు సన్నని కంఠస్వరం వినబడ్డది- "నాలు గయింది" కానీ మానవకాల పరిమాణం మనకు నప్పదుగా ? కాని ఆ పక్షిలాగున్నాయి అన్నా ను- మందహాసానికీ అట్టహాసానికీ మధ్యరకంగా నవ్వుతూ.

"తెల్లగా జిగజిగాలాడుతున్నాయి" అంది ఆమె.

ఔను-ప్రతి కల్పకంనుండి రాలి ఉంటాయి-వాట్లల్లో అమృతముంటుంది.

"కాని కాఫీమాత్రం త్రాగాలం"ది ఆమె- (కిలకిలమని పక్షిస్వరపులాగున నవ్వుతూ)

ఆ కుర్చీలో పడుకున్నవాడి నలాగే లేచి ఆమె వెంట లోనికి వెళ్ళను- మేఘశకలాలమీద. దూది లోపలె కాళ్ళు మెత్తగా కూరుకుపోతున్నాయి - ఆ సుకుమారాన్ని కన్నా మూతపడే ఉన్నవి-నడచేస్తున్నాను మెత్త మెత్తగా - ఎన్నో మైళ్ళ దూరం-ఎవరూ కనబడరు-ఆమె మబ్బుతెరలోనే ఉండి మోళీకట్టి సమ్మోహనాస్త్రం వేసి తీసి కొనిపోతూంది నన్ను ఆమెను నే నెరుగుదును - ఎలా నెరుగుదును అని ఆలోచించడానికికూడా నా కవకాశమీయకుండా ఆ మేఘాల పొత్తికలంటిన సుఖం నన్ను నిద్రపుచ్చేస్తూంది-నాలో చైతన్య లేశం కదలినప్పుడల్లా ఏదో తృష్ణ నన్నావరించి నట్టు పెదవులు తడుపుకుంటూ ఆమెకోరకు ఎంతో తీక్ష్ణములయిన చూపుల్ని బరపి చూచాను. ఆ చూపులదారి సూచీరంధ్రంవలె సూక్ష్మమై చూడ్కి మాత్రం చొరటానికి కవకాశమిస్తూంది- ఆ మార్గంలోనే రెండుకన్నులూ దారాల్లాగు చేసుకొని చూస్తున్నాను- ఆమె అప్సరాంగన కాబోలు-నీడలాగతిసున్నితంగా కనబడుతూంది ఆమెచేతిలో తెల్లనిగిన్నె ఉంది. చింతామణితో చేసింది కాబోలు జిగజిగలు నింపుతూంది-అందులో అమృతం ఉంది.

"తే! తే!" అన్నాను. ఆమె నాకివ్వదను కున్నాను-నా ఆత్రత అలాగుంది-ఆమె మాటాడ కుండా ఆ గిన్నె నా చేతి కందించింది- చేత్తో గిన్నె అందుకున్నాను- నా కొండలు వేడియావు రులు క్రక్కుతూన్నట్టయింది- నా కమృత మక్కర లేదు-అమృతంకంటె చల్లనిది-అదేదో కావాలి-ఆఁ! దేవతలంటే దాపుమాపుడు లేని ధారాళ ప్రవర్తనలనుకున్నాను - దాచింది-దాచింది- దాచింది - అమృతాతీతమయింది కావాలన్నాను-ఆమె మంద హాసం చేసింది- నేను ప్రతిమందహాసం చేసేను- నా చిరునవ్వు వేడిగా నా పెదవుల సోకింది.

"త్రాగండి త్రాగండి" అని ఎనిమిదిదిక్కులూ ఏకగ్రీవంతో నన్ను హెచ్చరించినట్టయింది.

నేనా సౌందర్యాన్ని త్రాగుతున్నాను-ఇంకె అమృతమూ అక్కరలేదన్నాను.

ఆమె వింతగా నవ్వింది-నా ముఖం క్రీగంటు చూచింది - తేరి చూచింది - వింతగా చూచింది. మా యిద్దరినీ మబ్బులు చూస్తున్నాయి క్రిందినుండి తలలెత్తుకొని-నేను వానిముఖాల బొటనవ్రేలితో అంతంలేని చిత్రాలు వ్రాస్తున్నాను-అవి తిరుగుతున్నాయి-నేను జాలిగా వానిని చూస్తున్నాను-నాది జాలిని రేపే జీవితమయిపోతూంది-ఆమె చెక్కులమీద నా జీవిత చరిత్ర నా పెదవుల తోనే ముద్రించి విడచేస్తే దేవతలు చదువుకుంటారు-ఆ భాష దేవతలకు అర్థమవుతుంది-దాని వ్యాఖ్యానం ఆమె పెదవులలో ముద్రిస్తా-అంతగా జరూరయితే-అపార్థం చేసుకోవటాని కవకాశ మిస్తే ఎలాగు? నేను నీడనై ఆమెవెంట పడతా! ఆమె నిశ్వాసాన్నయి ఆమెనుండి విడిపడి ఉంటా - కావ్యం లోకవిహృదయులలా గామెలో నే నుంటా అంతే.

ఆ మబ్బుముక్కలన్నీ అతుకుపెట్టి మెత్తని పాన్పు తయారుచేస్తున్నాను. తెల్లనిపూసెజ్జ చల్లని పరిమళం. ఆమెకోస -అందులో నేనూ ఆమె అలసుకుపోయి కలసిపోతాం-నే మబ్బుగా ఆమె మబ్బుగా. కరిగికరిగి కలసి ఈ మేఘశకలాలలో.

ఇది నేను-ఇది ఆమె-కాదు—ఇది మబ్బు-కాదు ఇది మే మిరువురము—కాదు మబ్బుతో మేము మువ్వురము-మువ్వురమూ, మూడు మబ్బుముక్కలూ—ఆనవాలు లేకుండా ఐక్యమైపోతున్నా డు-విశ్వమంతా, భూతలమంతా-వింతగా చూస్తుం ది మా మేఘావృతమయిన ఆకాశాన్ని.''

## ప్రపంచ ప్రఖ్యాతమైన పాడియావు



మూడువందల యాభై రోజుల్లో 44289 పౌనుల పాలనిచ్చిన బ్రిటీష్ ఆవు. ఇదివరకు మూడువందల అరవై రోజుల్లో 41943 పౌనుల పాలనిచ్చిన ఆవు అమెరికాలో ఉండింది ఆ అమెరికన్ అవునుకూడా మించింది ఈ బ్రిటీష్ ఆవు

"అబ్బ! ఏమిటో మత్తు! నిద్రబద్ధకం వదలించుకోలేకుండా ఉన్నారేం?" అంది ఆమె

నేను కన్నులు విప్పేను. మెత్తని తివాసీమీద కూర్చునిఉన్నాను చేతిలో కాఫీకప్పు ఆవురులు ఊముతూంది ఆమె నా ముఖంవైపే చూస్తూంది. ఎదురుగా నవ్వుముఖంతో నిలచి-ఆమె క్రొత్తగా సారెవచ్చిన దినాలవి నా కంటికామె అదోలాగుండేది ఆ దినాలలో.

అదేగో వింత ఆవేశ నా హృదయాన్నావరించి నాకామెను ఎంతో ఉన్నతంగా చూపించేది. నే నేపని చేస్తూన్నా ఆమె నీడే నా హృదయంలో తిరుగుతూన్నట్టుండేది

"అయిదవుతూందండీ కాఫీ చల్లారిపోతూంది. ఎంతసేపా బద్ధకం" అంది. నేను త్రుళ్ళిపడి "ఔను ఔను" అంటూ సాలోచనగా కాఫీకప్పులోకి చూస్తూ ఆ వేడివేడి కాఫీ రెండు గుటకలు మ్రింగి, పూర్తిగా మనలోకంలోకి దిగబడ్డాను. ఈ శిలాకాఠిన్యం ఈ సేవా, ఈ వ్యత్యాసపరం పరాక్రమే–నా యెదుట నిలవడం ఆ విధేయతా ఆమె ముఖాన దూకే–క్రిందుదనం (inferiority complex) ఇవన్నీ తలుపులు తెరచివిడచిన యింట్లో దొంగల్లాగు నా హృదయంలో బహుముఖాలా ప్రవేశించేయి.

నేను మగవాడిన్ని ఆమె ఆడది. నేనేదో నేరంచేసినట్టనుకున్నాను.

మధ్యాహ్నం మూడు గంటలదాకా ఆ పనీ యీపనీ చూచుకొంటూ మా సావిట్లో ఈజీకుర్చీలో పడుకున్నాను, సోమరితనంగా ఒడలు సాగించుకొని బద్ధకం తీర్చుకోలేక బాధపడుతూ. నాకు మాగన్నుపడి అంతలో కలగనడం మొదలెట్టేను. ఆమె నన్ను కాఫీ త్రాగ్గానికి లోనికి కొంపోయిన అవసరాలూ నాకు కలే. అవన్నీ నాకు కలగానే అన్వయించి నన్నా స్థితిలోనే కొంతసేపు ఉంచేయి. అర్ధచైతన్యం బాహ్యంగా నేను ప్రకటిస్తూన్నా నా మనస్సు కలలోనే గంతులేస్తూంది ఇప్పుడు నాకు సంపూర్ణచైతన్యం గలిగి వస్తుమయమయిన ఈ ప్రపంచజ్ఞానం కలిగిన్నా నా కల, ముగింపుమాత్రం, నన్నావరించేఉంది.

ఆమె అక్కడే ఉంది నేను అక్కడే ఉన్నాను. కల నిజమవుతుందా?